# రాహుల్ గాంధీ దేశ భక్తిని ప్రశ్నించే స్థాయి కిషన్ రెడ్డికి లేదు

- ఆరేషన్ సిందూర్ కి ప్రతి క్షణం కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది
- భారతదేశ మేధావులు, సైనికాధికారులు, ప్రజలు అడుగుతున్న ప్రశ్నలే రాహుల్ గాంధీ సంధించారు
- సామాజిక తెలంగాణ సాధించడం కోసం కవితక్క బిఆర్ఎస్ ని విడి వెంటనే పార్టీని పెట్టాలి
- కాంగ్రెస్ పార్టీ ప్రకటించే డిక్లరేషన్లతో వాటి ఫలాలను తెలంగాణ ప్రజలు సవిచూస్తునారు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

5లో



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 21-05-2025 పేజీ :-20

# జహీరాబాద్ నియోజకవర్గంలో సీఎం పర్యటన చరిత్రాత్మకం కావాలి

- సీఎం పర్యటనతో అభివృద్ధిలో జిల్లా రూపురేఖలు మారాలి
- ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



సంగారెడ్డి , మే 20 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:

ఈనెల 23వ తారీఖున జహీరాబాద్ లో ముఖ్యమంత్రి పర్యటనపై కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.

5లో

# గత యాసంగి కంటే ఈ సీజన్ లో 6.5 రెట్లు అధికంగా కొనుగోలు

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- మే 20 నాటికి 2024 లో 41.97 కోట్ల విలువ గల 19052 మెట్రిక్ టన్నులు, 2025 లో 289.75 కోట్ల విలువ గల లక్షా 24 వేల 890 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు.
- సన్న రకం ధాన్యానికి రైతుల ఖాతాల్లో జమ కానున్న 42.88 కోట్ల బోనస్
- ధాన్యం కొనుగోలుపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

10లో



# ఉమ్మడి సభలో ప్రకటించిన లక్ష కోట్లు ఎక్కడ?

- పీఎం జల్ సౌరాపతకాన్ని మార్చి ఇందిరా సౌర జల పథకంగా పేరు మార్చిండి
- నల్లమల్లలో డిక్లరేషన్ కాదు డెడికేషన్ కావాలి
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి నల్లమల్ల పర్యటన కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే
- సభలో ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ ఇవ్వలేని సీఎం
- నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు
- కంద్ర పథకాలను పేర్లు మార్చి డిక్లరేషన్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి
- మన్ననూరు ఐటీడీఏ లో పూర్తిస్థాయి ఐఏఎస్ అధికారిని నియమించాలి
- నాగర్ కర్నూల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

12లో



## తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 20 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర,జిల్లా కమిటీ పిలుపుమేరకు పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్, కుల్కచర్ల మండల అధ్యక్షులు ఆంధ్రప్రభ పాత్రికేయులు పాండు ఆధ్వర్యంలో మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రంలో కుల్కచర్ల మండల కమిటీకి అనుబంధంగా నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఉమ్మడి మండల అధ్యక్షులుగా పాండు, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా కళ్యాణ్ కుమార్, కోశాధికారిగా నర్సింలు, కార్యదర్శిగా కుమార్,సంయుక్త కార్యదర్శిగా రాజేష్,కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్,విష్వేంద్ర చారి,శ్రీను తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే సంఘ నాయకులు చంద్రశేఖర్, రమేష్,విజయ్, వినోద్ పాల్గొన్నారు.

## అర్హతలేని ఏపియంసి చైర్మన్లతో, ఎంపీపీలతో ఐకెపి, పిఏసిఎస్ సెంటర్ల ప్రారంభాలు తక్షణం నిలిపివేయాలి..

**మానవ హక్కుల పరిరక్షణ సమితి**

**పరిగి, మే 20 : (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లాలోని మండలాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అలాగే పిఏసిఎస్ సెంటర్లను ప్రారంభించడంలో గ్రామ పంచాయతీ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఎంపీపీలు, స్థానిక నాయకులతో రిబ్బన్ కట్టింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని



మానవ హక్కుల పరిరక్షణ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మోహమ్మద్ హుస్సేని అన్నారు. ఈ విధానాలు పంచాయతీ రాజ్ %ు% గ్రామీణ అభివృద్ధి శాఖ జిఓ.యం,ఎస్. నెం. 580, పిఆర్ %ు% ఆర్ డి (%గా%పిటిఎస్.%×ు%) డిపార్ట్మెంట్, డేటెడ్ 03-10-2001 మరియు జి.ఓ. యంఎస్. నె%శీ%.123, ఆర్ డి (ఆర్ డి.%××%) డిపార్ట్మెంట్, డేటెడ్ 07-04-2008 ప్రకారం నిషేధించబడ్డనవి అని తెలిపారు. ఈ జి.ఓ.ల ప్రకారం ప్రభుత్వ పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సహకార సంఘాల సెంటర్లు (పిఏసిఎస్), తదితర అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా అధికారుల పర్యవేక్షణలో నిర్వహించాలి. ప్రజా ప్రతినిధులు రిబ్బన్ కట్టింగ్ వంటి అధికారిక కార్యక్రమాల్లోష పాల్గొనకూడదని స్పష్టంగా పేర్కొనబడింది. ఈ నేపథ్యంలో 18/05/2025 నాటి తెలంగాణ పత్రికలో కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో జరిగిన ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం విషయమై ప్రచురితమైందని తెలిపారు. ఇలాంటి చట్ట విరుద్ధ చర్యలను వెంటనే ఆపాలని, నియమ నిబంధనలు పాటించే విధంగా అధికారులు స్పందించాలని సయ్యద్ షా మోహమ్మద్ హుస్సేని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం అయితే సంబంధిత అధికారులపై ఆర్టిఐ లు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, సంబంధిత నియంత్రణ సంస్థలకు అధికారిక ఫిర్యాదులు చేయబడతాయని మేము హెచ్చరిస్తున్నాం అని హెచ్ ఆర్ పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేని అన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రి పొన్నం ప్రభాకర్

**భూ భారతి చట్టంతోనే సమస్యలు పరిష్కారం**

**ఈనెల 27న 6వేల మంది సర్వేయర్ల ఎంపిక**

**3 నెలల శిక్షణ, ప్రతి మండలానికి 8 మందికి తగ్గకుండా ఏర్పాటు**

**9872 చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హుస్నాబాద్, మే 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామంలో మంగళవారం సాయంత్రం నిర్వహించనున్న భూ భారతి - 2025 పై అవగాహన సదస్సులో భాగంగా హుస్నాబాద్ కు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 నుండి అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఎమ్మార్వో స్థాయి అధికారులు భూ భారతి - 2025 అమలు చేయడం కోసం అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయడం కోసం ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆగస్టు 15 లోపు వీలైనంత వరకు జటిలమైన శాశ్వత సమస్యలను పరిష్కారం చేయడానికి భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్లను ఈనెల 27 వ తేదీ ఫైనల్ చేస్తాం అన్నారు. 3 నెలల వారికి శిక్షణ ఇచ్చి ప్రతి మండలానికి 8 మంది తగ్గకుండా సర్వేయర్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మొదటి దశ ఇందిరమ్మ ఇళ్లు 4 లక్షల 50 వేలు ఇప్పటికే ప్రకటించాం, ఈ నెలాఖరులోపు లబ్ధిదారులను ప్రకటిస్తాం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9872 మంది చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనున్నామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని అదనంగా అక్కడే ఉండే గిరిజనుల సంఖ్యను బట్టి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న పోడు భూముల సమస్యను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకెళ్లారు.

## 40 టన్నుల పిడియస్ బియ్యం పట్టి వేత: ఎస్సై వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్ మే 20(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని పోచాపూర్ చోౌరస్తలో వద్ద సోమవారం రాత్రి 10:30 ని" పెట్రోలింగ్ చేస్తుండగా లారీ అనుమాన స్పదంగా కనిపించడంతో అందులో పోలీసులు తనిఖీ చెయ్యగ బియ్యం బస్తాలు కనిపించగా వెంటనే విజిలెన్స్ %ు% సివిల్ సప్లై అధికారులకు తెలుపడంతో వారు వచ్చి అందులో తనిఖీ చెయ్యగ 40 టన్నుల పిడియస్ బియ్యం ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇట్టి లారీ కర్ణాటక లోని గురుమిత్కాల్ నుండి పిట్లం వెళ్తున్నట్లు తెలిసింది. వెంటనే అట్టి లారీ పై సివిల్ సప్లై డీటీ సజీయుద్దీన్ ఇచ్చిన పిర్యాదు ఆధారంగా ఓనర్ జాకిర్ మియా, డ్రైవర్ అనిల్ కుమార్ పై కేసు నమోదు చేయ్యడం జరిగింది. డిఎస్పి విజిలెన్స్ వెంకటేష్ మరియు పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఇందిరా సౌర గిరి జల వికాసం తో గిరిజనుల కల సాకారం

సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అడవిని నమ్ముకున్న గిరిజనులకు పోడు భూముల పట్టాలిచ్చి,బోర్లు వేయించి సౌర విద్యుత్ ద్వారా సాగునీటి వసతులు కల్పించి పండ్ల తోటలను పెంచుకునే విధంగా పండ్ల మొక్కలు నాటి లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఒక ఎకరానికి ఆరు లక్షల రూపాయలను ఖర్చు చేసి రాష్ట్ర ప్రభుత్వం నిధులనుండే ఖర్చు చేస్తున్నామని మంత్రి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా ఆలోచన చేసి వారి ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి పెద్దఎత్తున ఇందిరా సౌర గిరి జల వికాసం పథకానికి నిధులు కేటాయించి రాష్ట్రవ్యాప్తంగా అడవి బిడ్డల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుండి రూ.12,600 కోట్ల రూపాయల ఖర్చుతో 6 లక్షల ఎకరాల ఎకరాలకు 2 లక్షల రైతులకు ప్రయోజనం చేకూర్చనున్నట్లు మంత్రి వివరించారు.ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ నిరాదరణకు గురైన గిరిజనులను అభివృద్ధిలోకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.గిరిజనుల ఆదాయాన్ని పెంచే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొదలుపెట్టనుందని,ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి గిరిజన సోదరులందరూ పెద్దఎత్తున తరలిరావాలని మంత్రి సూచించారు. ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా మా పాలమూరు జిల్లాలో ప్రారంభిస్తున్నందున జిల్లా గిరిజనుల తరఫున గౌరవ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## పాత్రికేయులకు ఘనంగా సన్మానం

**కుల్కచర్ల,మండలం ప్రజా జ్యోతి మే 20 :** కుల్కచర్ల మండల కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ (1) కమిటీని మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు,మండల బిజెపి అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ (1) అధ్యక్షులు దనంజయ గౌడ్,ప్రధాన కార్యదర్శి నల్లమల మొగులయ్య,గౌరవ అధ్యక్షులు ఎర్రం రాములు మరియు కమిటీ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయుల సేవలు సమాజంలో మరువలేనివని కొనియాడారు.సమాజంలో జరుగుతున్న అన్యాయాలను,అరాచకాలను,నిజాన్ని నిర్భయంగా రాస్తూ సమస్య పరిష్కారానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ జానకిరామ్,మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్,ఎస్టి మోర్చా అధ్యక్షులు మహేష్ నాయక్,మండల ఉపాధ్యక్షులు కొండ అంజన్న,చాపలగూడెం గోపాల్,బాలకృష్ణ రెడ్డి,అదేవిధంగా పాత్రికేయులు దోరేపల్లి శ్రీనివాస్, శావుకు కేశవులు చంద్రశేఖర్, కృష్ణ,పాలేపల్లి వెంకటేష్,నేమలికంటి కృష్ణ,మోత్కూర్ కృష్ణ,ప్రవీణ్, ఘంటసాల పెంటయ్య,తదితరులు ఉన్నారు.



# నార్సింగిలో భారీ అగ్నిప్రమాదం

**కన్వెన్షన్ వద్ద ఉన్న లేబర్ క్యాంపులో ఒక్కసారిగా చెలరేగిన మంటలు**

**4 రేకుల ఇల్లు, వంట సామాగ్రి పూర్తిగా దగ్ధం**

**మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది**

రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి) ఓ కన్వెన్షన్ సెంటర్ సమీపంలో ఉన్న లేబర్ క్యాంపులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఓం కన్వెన్షన్ సమీపంలో లేబర్ క్యాంపులో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఈ మంటల దాటికి అక్కడే ఉన్న నాలుగు రేకుల ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు చెలరేగడంతో ఆ లేబర్ క్యాంపులో ఉన్న కార్మికులంతా ఒక్కసారిగా పరుగులు తీశారు. అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ అధికారులు మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో కార్మికులు ఇండ్లల్లో ఉన్న వంట సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదంపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ లేబర్ ఉంటున్న రేకుల ఇండ్లకు ఎవరైనా నిప్పు పెట్టారా,లేక ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయాకు అనే కోణంలో నార్సింగ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయాలి

చేవెళ్ల మే 20(ప్రజా జ్యోతి): ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గందె సురేష్ గుప్తా అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం సమావేశానికి జిల్లా అధ్యక్షుడు సురేష్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ గుప్తా మాట్లాడుతూ... పేద ఆర్యవైశ్య కుటుంబాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఆర్యవైశ్యులు అంటే కష్టపడే మనస్తత్వం కలవాలని గుర్తు చేశారు.ఆర్యవైశ్యులంతా ఐకమత్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలన్నారు. అనంతరం నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికై మొదటిసారి చేవెళ్ల మున్సిపల్ కేంద్రానికి చేసిన గందే సురేష్ గుప్తా ను చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశం గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రమేష్ గుప్తా, శ్రీరామ్, సత్యం, ఉదత రఘు గుప్తా, ఇంద్ర సేన, శ్రీనివాస్ వీరేందర్ గుప్తా,గడ్డం నాగరాజు రెడ్డి, శెట్టి రఘు, ప్రశాంత్, వీరేశం,కుంచం నవీన్, విజయ్, రమేష్ రవి, కిరణ్ చేవెళ్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



# నిష్పక్షపాతంగా అగ్ని ప్రమాద ఘటనపై సీఎం విచారణ జరపాలి



రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి): నిష్పక్షపాతంగా అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఇటీవల పాతబస్తీ గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన మోదీ అగర్వాల్ కుటుంబ సంతాప సభకు మంగళవారం రంగారెడ్డి జిల్లా రామచంద్ర నగర్ ఉప్పరపల్లిలోని నిర్వహించిన సంతాప సభ కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన బిజెపి ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ చార్మినార్ గుల్జర్ హౌస్ వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి ఒకే కుటుంబానికి చెందిన 17 మంది చనిపోవడం యావత్ సమాజాన్ని కలచివేసింది అన్నారు. అగ్నిప్రమాదం ఏ సమయంలో జరిగింది ఎన్ని గంటలకు వెళ్ళింది ఏ టైం వరకు రెస్క్యూ సిబ్బంది వచ్చారు అనే దానిపై ముఖ్యమంత్రి రాజకీయాలకు వివక్షతకు ఆస్కారం లేకుండా సమగ్రమైన విచారణ జలపాలని డిమాండ్ చేశారు. చార్మినార్ బేగంబజార్ ఓల్డ్ సిటీలో నిర్మాణాలు ఎప్పుడూ కట్టినవి కాబట్టి ఇలాంటి ఘటనలు మళ్లీమళ్లీ జరగకుండా ఉండాలంటే ఓ సమగ్ర మైన ప్రణాళిక చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జీహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఎంపీలు ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని ఎసెట్ చేసి ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఫైర్ డిపార్ట్మెంట్ వైద్య సిబ్బందిని 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఇలాంటి ఘటనలు దుఃఖాలు మరొకరికి రాకూడదు అంటే ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని కోరారు. మృతి చెందిన ఆ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమములో రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ వడ్డెర సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ఠ,రేణుక ఎల్లమ్మ జమదగ్ని వివాహ మహోత్సవానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదములను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డినగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి, కుంచల రమేష్, ఆలయ కమిటీ ఛైర్మెన్ యాదయ్య, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వైస్ ఛైర్మెన్ నర్సింహా, మల్లేష్, బిక్షపతి, నాగరాజు, పర్శురామ్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకోవాలి -టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు



రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి) : జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యు జె ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నేషనల్ కమిటీ సభ్యులు దేవేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా యూనియన్ సీనియర్ నాయకులు గణేష్ ,సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.**

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల పరిస్థితి ఏమి మారలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. హక్కులు సాధించుకోవడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని సూచించారు. యూనియన్ సీనియర్ నాయకులు గణేష్ , సురేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మరింత బలోపేతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ నిబద్ధత అంకితభావంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. యూనియన్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల సాధన కోసం కార్యచరణ తో ముందుకు వెళ్లాలన్నారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, విద్యలో రాయితీ, ఇళ్ల స్థలాలు సాధించడం కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. జిల్లా నూతన కమిటీ సభ్యులుగా బి. దేవేందర్,కలాల్ సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

**నూతన కమిటీ ఎన్నిక**

రాజేంద్రనగర్ నియోజకవర్గం టి డబ్ల్యు జేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గోపాల్ , బుచ్చయ్య, ఉపాధ్యక్షులుగా నర్సింహ యాదవ్, మాధవ చారి,ప్రభాకర్, కోశాధికారిగా భానుమూర్తి, సహాయ కార్యదర్శులుగా సతీష్ బాబు, యాదగిరి, శ్రీనివాస్, సలహాదారుర్యదర్శిగా జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్**

**కూకట్ పల్లి, మే 19 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని మూడో రోడ్డు లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఇక్కడ జరిగిన పూర్ణ హోమం ఇతర పూజా కార్యక్రమాలలో రమేష్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఎల్లారెడ్డి, ఎమ్మెస్ ఎన్ రాజు, నాయకులు ప్రవీణ్, నితీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఆఫ్ హంగర్ సంస్థ నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించడం అభినందనీయం

**ు కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, మే 19 (ప్రజా జ్యోతి) :** హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా డివిజన్ పరిధిలో ఉన్న వృద్ధ నిరుపేద మహిళలకు బియ్యము, నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. మా డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి అటువంటి వారిలో ఒంటరిగా జీవిస్తూ నిరుపేదలైన వృద్ధ మహిళలను ఎంపికచేసి వారికి బియ్యం, కిరాణా సరుకులు అందించడం జరిగిందని అన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికి సహాయసహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, వెంకటేశ్వరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ

**చేవెళ్ల మే 20(ప్రజా జ్యోతి):** కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కె రామస్వామి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియూసి రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులు కె రామస్వామి హాజరై మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నడని మండిపడ్డారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని దినాలు పోయి 12 గంటల పని దినాలు అమలు కాబోతున్నాయని దీని ద్వారా కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని కనీస వేతనాల చట్టాలను అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని దానికి తగ్గట్టుగా కార్మికుల జీతభత్యాలు పెరగటం లేదని కార్మికుల శ్రమను పరిశ్రమల యాజమాన్యాలు దోచుకుంటున్నాయని కార్మికుల శ్రమకు తగ్గట్టుగా జీతాలు ఇవ్వాలని ఈ రోజు నుండి జులై 9 వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం పై నిరసన ర్యాలీలు నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి, షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు సుధాకర్ గౌడ్, బికేఎంయూ జిల్లా అధ్యక్షుడు జె అంజయ్య, ఎండి మక్బూల్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల, మీనాక్షి, లలిత సుగుణమ్మ, రమాదేవి, యాదయ్య నరసింహులు, సత్తయ్య, సాయిలు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కేవలం ఉద్యోగానికే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను కన్వేషించాలి- పిజేటిఎయూ అసోసియేట్ డీన్ డాక్టర్ గోవర్ధన్

**వ్యవసాయంలో జీవన ఎరువుల తయారీ మరియు వాడకంపై పిజేటీఎయూలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం**



**రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు కేవలం ఉద్యోగానికే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను కన్వేషించాలని పిజేటిఎయూ అసోసియేట్ డీన్ డాక్టర్ గోవర్ధన్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో జీవన ఎరువుల ప్రాముఖ్యత, రైతులకు కలిగే లాభాలు, జీవన ఎరువుల తయారీ మరియు జీవన ఎరువుల వ్యాపారం నైపుణ్యం, వ్యాపార ప్రారంభం తదితర అంశాలపై సూచనలు ఇస్తూ విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ డాక్టర్ గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఉద్యోగానికే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను అన్వేషిస్తూ వ్యవసాయ రంగంలో కొత్త వ్యాపార ఆలోచనలు ప్రారంభించడం ద్వారా తమకే కాకుండా ఇతరులకు కూడా ఉపాధి కల్పించవచ్చని వివరించారు. శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ త్రివేణి మాట్లాడుతూ నేలను సారవంతం చేయుటలో, నేలసారంను సంరక్షించుటలో జీవన ఎరువుల సామూహిక ఉత్పత్తి, రైతులకు అందజేయుట, వాటి లాభాలు వంటి అంశాలను విద్యార్థులకు తెలియజేసి నేల సంరక్షణ, పశువులు, మానవ ఆరోగ్య సంరక్షణలో సూక్ష్మజీవుల పాత్రను గురించి తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో జీవన ఎరువులను ప్రయోగశాలలో తయారు చేసుకునే విధానం, వాడే విధానంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోషి లావణ్య, డాక్టర్ డి. శ్రీదేవి, కె. సి దీప్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ భవనం స్థలం జోలికి వస్తే ఖబడ్దార్!



**ప్రజా జ్యోతి (మేడిపల్లి) :** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలంలోని సర్వే 103లో రజక ఆత్మగౌరవ భవనం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే సహించేది లేదని రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొన్నే సంపత్ రజక అన్నారు. మంగళవారం నాడు మేడిపల్లి లోని రజక ఆత్మగౌరవ భవనానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించిన నాయకులు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కులా సంఘాలకు ఆత్మగౌరవ భవనాల కోసం కేటాయించిన స్థలాల్లో రజక జాతికి మేడిపల్లి లోని సర్వే నెంబరు 103 లో స్థలాన్ని జీవో నెంబరు 20 ద్వారా స్థలాన్ని కేటాయించిందని కానీ కొందరు స్థానిక నాయకులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రజక ఆత్మగౌరవ భవనానికి కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని వాపోయారు. గత ఆదివారం నాడు రాత్రి కొందరు స్థానిక అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పేదల గుడిసెల ముసుగులో రజక ఆత్మగౌరవ భవనం స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేశారని దీనికి స్పందించిన రెవెన్యూ అధికారులు తమ సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారని అన్నారు. ఈ విషయమై మాజీ మంత్రి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య స్థానిక కలెక్టర్ తో మాట్లాడి త్వరగా ఫెన్సింగ్ వేసే ఏర్పాటు చేయాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో రజక సంఘాల సమన్వయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాపూర్ బాలరాజు, అబ్బోల్లా నాగేష్,సట్టు దుర్గాప్రసాద్, చిట్యాల రమేష్, చిట్యాల అబేపు విజయ్యో,గౌరుకంటి కృష్ణ, గోరుకంటి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నియోజకవర్గంలో సీఎం పర్యటన చరిత్రాత్మకం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఈ నెల 23వ తారీకున సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకం కావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో సంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో రూపురేఖలు మారుతాయన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సీఎం పర్యటన కోసం రూట్ మ్యాప్ ప్రణాళిక, సెక్యూరిటీ ,బందోబస్తు, బారికేడ్లు , ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీరు,హెలిప్యాడ్ , హెల్త్ క్యాంప్ లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో బసవేశ్వర విగ్రహావిష్కరణ, కేంద్రీయ విద్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం, మహిళా పెట్రోల్ బంకు, జిల్లా అభివృద్ధికి కావలసిన కొన్ని కార్యక్రమాలను శంకుస్థాపనలు చేసి, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల పై ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి సభ లో పాల్గొంటారని తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాకు రావడం



చాలా సంతోషమని జిల్లా అభివృద్ధిలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసుకుందామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జహీరాబాద్ నియోజకవర్గానికి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి ,ప్రజలందరికీ ఉపాధి కల్పించిందని గుర్తు చేశారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని పక్కా ప్రణాళికతో సీఎం పర్యటన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న శ్రీ దత్తసాయి క్షేత్రంలో హనుమాన్ చాలీసా..




**మేడిపల్లి(ప్రజాజ్యోతి):** ఈ నెల 22న ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శంకర్ నగర్ శ్రీ దత్తసాయి క్షేత్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా సామూహిక హనుమాన్ చాలీసా నిర్వహిస్తున్నట్లు విశ్వ హిందూ పరిషత్తు ఉప్పల్ అధ్యక్షుడు ఎంఎన్ రమేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త,విశ్వహిందూ పరిషత్ పత్రిక ఎడిటర్ కసిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని వారి సందేశానిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు భూపతి రాజు సత్యనారాయణ రాజు,పప్పుల అంజిరెడ్డి,నడపినేని వేణు,చెంచల సాంబిరెడ్డి,కృష్ణపురం శశి మోహన్ గుప్తా, తిరువైపాటి మురళి కృష్ణ పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దేశ భక్తిని ప్రశ్నించే స్థాయి కిషన్ రెడ్డికి లేదు

**కూకట్ పల్లి, మే 20 (ప్రజా జ్యోతి) :** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడుతు, ట్విట్టర్లో అభ్యంతరంగా పోస్టులు పెడుతున్నారు అని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆరేషన్ సిందూర్ గురించి ముందుగానే పాకిస్తాన్ కి తెలియజేసాం అని విదేశాంగ శాఖ మంత్రి చెప్తే దేశ ప్రజలకు అనుమానం రాదా, ఆపరేషన్ సింధూర్ పై దేశ ప్రజలకు తెలియజేయమని అత్యవసర పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని రాహుల్ గాంధీ చెప్పడం తప్ప అని, ఆపరేషన్ సింధూర్ పై సామాన్యులకు కూడా అనుమానాలు ఉన్నాయి అవి నివృత్తి చేయాలని చెప్పడం తప్పా అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ పై బీజేపీ నేతలు రాజకీయం చేస్తున్నారు అని, ఇందిరాగాంధీ పరిపాలన ను ఈ రోజు దేశ ప్రజలు గుర్తుచేకుంటున్నారు అని అన్నారు. ఇందిరాగాంధీ పరిపాలన స్వర్ణ యుగం అని, ఆమె తీసుకున్న ప్రతిష్ఠమైన నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా ఉక్కు మహిళగా గుర్తింపు తెచ్చుకుంది అన్నారు. ఈ దేశ సమైక్యత, సమగ్రత కోసం రాహుల్ గాంధీ కుటుంబ త్యాగాల ముందు మీ కుప్పి గంతులు చిన్నవి. ఈ రోజు దేశంలో మేధావులు, మాజీ సైనికాధికారులు, సామాన్య ప్రజలకు కూడా అనేక అనుమానాలు ఉన్నాయి అన్నారు. ఆరేషన్ సిందూర్ కి ప్రతి క్షణం కాంగ్రెస్ పార్టీ సంపుర్ణ మద్దతు తెలియజేసారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని, రాహుల్ గాంధీ దేశ భక్తి మీద మాట్లాడే అర్హత కిషన్ రెడ్డి, మోడీ కి కూడా లేదు అని అన్నారు. వెంటనే కిషన్ రెడ్డి రాహుల్ గాంధీ కి క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ దొంగ డిక్లరేషన్ ఇచ్చారని హరీశ్ రావు సన్నాసి మాటలు మాట్లాడుతున్నారు. 16 నెలలో కాంగ్రెస్ చేసిన డిక్లరేషన్ తో తెలంగాణ ప్రజలు ఫలాలు పొందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కమిషనర్లను నిర్వీర్యం చేస్తే%ూ%నేడు అన్ని కమిషనర్ లకు ఛైర్మన్లను ఏర్పాటు చేశాం అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తామని 10 ఏళ్లు బీఆర్ఎస్ పార్టీ మోసం చేసింది. 10 ఏళ్ళు అన్ని వర్గాలను మోసం చేస్తూ దారుణమైన పరిపాలన చేశారు అని, దోచుకున్న సొమ్ముతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కులగొట్టడానికి కేటిఆర్, హరీశ్ రావు వ్యూహాలు రచిస్తున్నారు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిక్షణము ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి బాటలు వేస్తున్నారు అన్నారు. నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, గిరిజన, మైనారిటీలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది అని అన్నారు. 16 నెలల కాంగ్రెస్ పార్టీ పరిపాలన చూసి కవిత మురిసి పోతుందని సామాజిక తెలంగాణ కోసం కవితక్క కొత్త పార్టీ పెట్టాలి అని అన్నారు. నీళ్లు, నిధులు నియామకాలపైనే తెలంగాణ ఉద్యమం జరిగి రాష్ట్రం ఏర్పాటు అయిందని, కానీ 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతియే లక్ష్యంగా పాలన జరిగిందన్నారు. తెలంగాణను అన్ని విధాలుగా విధ్వంసం చేశారని విమర్శించారు. భవిషత్ ప్రణాళికలతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్ల కి 500 బోనస్, నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి పథకాలు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, మహిళల చేత ఆర్టీసీ బస్సుల కొనుగోలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ అందిస్తున్నాం అన్నారు.



# వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నాళాల విస్తరణ, పుడుకతీత పనులను వెంటనే చేపట్టాలి

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, మే 20 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ సమస్యలపై కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని నాలాల విస్తరణ, పూడిక తీత పనులు వెంటనే చేపట్టి వరద ముంపు ప్రాంతాలను నుండి ప్రజలను రక్షించాలని జెడ్సీని కోరారు. గత సంవత్సరం కూడా అధిక వర్షాలు వరదల మూలంగా నాలాల విస్తరణ చేపట్టని కారణంగా అల్లాపూర్, బాలానగర్ పరిసర ప్రాంతాలన్నీ వరద పోటెత్తి ప్రజలు చాలా ఇబ్బందులు గురయ్యారని జెడ్ సి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం అలా కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో కూకట్ పల్లి ఒకటనీ దీన్ని దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ పనులు వెంటనే చేపట్టి ట్రాఫిక్ రద్దీనీ క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా పనుల అభివృద్ధికి నిధుల కేటాయింపు విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు. సమస్యల పరిష్కారంలో చర్చి సానుకూలంగా స్పందించినట్లు రమేష్ పేర్కొన్నారు.

# శంషాబాద్ లో ఎంఆర్జీ ఫామ్ హౌస్ పై పోలీసుల దాడులు

### హుక్కా తాగుతున్న 12 మంది యువకుల అరెస్టు

### సౌండ్ బాక్స్, హుక్క పరికరాలు స్వాధీనం

**రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి)** ఎలాంటి అనుమతి లేకుండా హుక్క పార్టీ నిర్వహిస్తున్నారని పక్క సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి 12 మంది యువకుల అరెస్ట్, హుక్క పరికరాలు స్వాధీనం చేసుకున్న ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిగూడలో చోటుచేసుకుంది. శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిగూడ గ్రామంలో ఉన్న ఎంఆర్జీ ఫామ్ హౌస్ లో ఉక్కపాటి నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో మంగళవారం శంషాబాద్ పోలీసులు ఒక్కసారిగా దాడులు నిర్వహించి ఫామ్ హౌస్ లో ఎలాంటి అనుమతి తీసుకోకుండా డిజె సౌండ్ పెట్టి, హుక్కాసేవిస్తూ పార్టీ చేసుకుంటున్నారని గుర్తించడం జరిగింది అన్నారు. అక్కడ హుక్కాసేవిస్తున్న హైదరాబాద్ కు చెందిన 12 మంది యువకులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి డిజె సౌండ్ బాక్స్ లతో పాటు హుక్క తాగడానికి ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి**

**బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం**

**బాలానగర్, మే 20 (ప్రజా జ్యోతి) :** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో మంగళవారం పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్లిం నాయకులు, మత పెద్దలు హాజరయ్యారు. బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం డిఐ, ఎస్ఐలు ఇతర అధికారులతో కలిసి శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా వేడుకలు జరుపుకునేలా చూడటం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో పండుగల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలని కోరారు. పండుగ కోసం "చేయవలసినవి చేయకూడనివి" విషయాలపై ముస్లిం సోదరులకు ఆయన మార్గదర్శకత్వం చేశారు. జంతువుల వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది అందిచ్చిన సంచులలో మాత్రమే పారవేయాలని కోరారు. ప్రతి ఇంటి వద్ద క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేయడం, పొరుగు ప్రాంతాలలో నీరు నిలిచిపోకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి పుకార్లను పట్టించుకోవద్దని ఏసీపీ నరేష్ రెడ్డి శాంతి కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇతర మతాల ప్రజల మనోభావాలను గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. పుకార్ల వ్యాప్తిని ఎదుర్కోవడానికి సోషల్ మీడియాలో కఠినమైన నిఘా ఉంచుతామని, సామాజిక వ్యతిరేక శక్తులు, అశాంతిని రెచ్చగొట్టడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. సమావేశంలో డీఐ నాగిరెడ్డి, ఎస్ఐలు హాజీమియా, సరితారెడ్డి, సరళ, వెంకటేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి ని కలిసిన కొత్త సుశాంత్ గౌడ్

**మేడిపల్లి (ప్రజాజ్యోతి) :** కొండారెడ్డిపల్లి లో నూతన ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి సోమవారం తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కొత్త సుశాంత్ మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నాపై వచ్చిన అభియోగాలు అసంబద్ధమైనవి

**కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి, మే 20 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తనపై వచ్చిన అభియోగాలను తిప్పి కొట్టారు. రాజకీయ పరమైన కుట్రలో భాగంగానే తనను లక్ష్యంగా చేసుకొని బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నాపై వస్తున్న ఆరోపణలు అసత్యం, అసంబద్ధమైనవిగా తెలతాయన్నారు. చట్టం అందరికీ సమానమేనని, లీగల్ టీం పర్యవేక్షణలో న్యాయపరంగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం తాను చేస్తున్న కృషి చేస్తూ తాను కూడా ఎదుగుతున్నానని కొంతమంది నాయకులు అసూయతో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పార్టీలో నా ఎదుగుదల, ప్రజల ఆదరణ కొంతమందికి ఇష్టం లేకపోవడం వల్లే ఈ అపవాదులు సృష్టిస్తున్నారన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ పరువునే చెడగొట్టే ప్రయత్నం, అని ఆయన విమర్శించారు. అన్ని విషయాలు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన పెద్దలు గమనిస్తున్నారని గుర్తించుకోవాలన్నారు. తాను పెట్టిన కేసులకు రాజీమార్గం చూపించి, అదే సమయంలో తనపై అప్రతిష్ట కలిగించేలా కేసులు పెట్టించడాన్ని ప్రజలు, పార్టీ నాయకులు గమనిస్తున్నారని తెలిపారు. నన్ను పార్టీకి దూరం చేయాలనే కుట్రలు సాగవన్నారు. కూకట్‌పల్లిలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని చెప్పారు. 1999 నుంచే కాంగ్రెస్ పార్టీతో ఉంటూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నానన్నారు. ఇటీవలి కాలంలో పార్టీలో చోట మోటా నాయకులు తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నేను 1999లో 19 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి వచ్చాను. అప్పటి నుండి ఇప్పటి వరకు అనేక ఒడిదొడుకులు చూశాను. ప్రస్తుతం కొంతమంది పక్క రాష్ట్రాల నుండి వచ్చిన ఇక్కడ రాజకీయాలు చేస్తూ కనబడుతున్నారని విమర్శించారు. వారి తీరు ఇప్పటికైనా మార్చుకోవాలని హితవు పలికారు. ఈ విషయం ఇప్పటికే కోర్టు పరిధిలో ఉందన్నారు. అందుకే దీనిపై అంతకన్నా ఎక్కువగా మాట్లాడడం అవసరం లేదన్నారు. మరో రెండు మూడు రోజుల్లో మా లీగల్ టీం పూర్తి వివరాలను మీడియాకు తెలియజేస్తుందని వివరించారు.

# పారదర్శకంగా ఉండేందుకే సోషల్ ఆడిట్ నిర్వహణ డిఆర్డిఓ శ్రీలత



**యాచారం, మే 20 (ప్రజాజ్యోతి):** ఏడాది కాలంగా మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులకు గ్రామాల్లో నిర్వహించిన సోషల్ ఆడిట్ పారదర్శకంగా రికవరీ అయినట్లు డిఆర్డిఓ శ్రీలత అన్నారు. ఈ నెల 8 నుంచి 19 వరకు ఉపాధి హామీ పనులపై గ్రామాల్లో సోషల్ ఆడిట్ బృందం నిర్వహించిన నివేదికపై మంగళవారం ఐకెపిలో ఎంపీడీవో శైలజ ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహించారు. గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి చివరి వరకు జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించారు. ప్రజా వేదికలో సోషల్ ఆడిట్ అధికారులు సోషల్ ఆడిట్లో నిర్వహించిన నివేదికలను చదివి వినిపించారు. అనంతరం శ్రీలత మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా అవినీతి జరగకుండా సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది పాటు మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా వివిధ పనులకు రూ. 6 కోట్ల 25 లక్షల నిధులు వెచ్చించినట్లు పేర్కొన్నారు. సోషల్ ఆడిట్ బృందం గ్రామాల్లో జరిగిన అన్ని పనులపై సమర్థవంతంగా సోషల్ ఆడిట్ నిర్వహించారని పేర్కొన్నారు. రానున్న ఏడాదిలో ఉపాధి హామీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా పనులు నిర్వహించాలని ఆదేశించారు. అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో పారదర్శకతను నిర్ధారించి తద్వారా కూలీలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి సోషల్ ఆడిట్ దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీఓ శ్రీలత, ఏపిఓ, ఎపిడి, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భారత్ వైపు చూడాలంటే పాకిస్తాన్ కు వణుకు పుట్టేలా సైనికుల సమాధానం- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి




**రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి) :** భారత్ వైపు చూడాలంటే పాకిస్తాన్ కు వణుకు పుట్టేలా సైనికుల సమాధానం చెప్పాడని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో సింధూర ఆపరేషన్ విజయవంతం కావడంతో భారత సైనికులకు మద్దతుగా మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో భారీ తిరంగా ర్యాలీ పాల్గొన్న ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్గవ్ లో యాత్రికులపై జరిగిన దాడి ఎంతో బాధాకరమైనదని మతాన్ని అడిగి మరీ భార్యల ముందు పిల్లల ముందు కాల్చి చంపడం యావత్ భారతదేశం అంతా ఉలిక్కిపడిందన్నారు. మహిళల మాంగల్యం సింధూరని తుడిచిన ఉగ్రవాదులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో భారత సైన్యం సింధూర్ పేరు పెట్టి ఆపరేషన్ మొదలుపెట్టి పాకిస్తాన్ లోని 9 ఉగ్రవాద సంస్థలపై మెరుపు దాడి చేసి కేవలం 25 నిమిషాల్లోనే వందలాదిమంది ఉగ్రవాదులు మట్టి కల్పించిన ఘనత భారత సైన్యం అన్నారు. ఉగ్రవాదులను అంతమొందించే వరకు భారత్ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. భారత్ లో తయారుచేసిన యుద్ధ పరికరాలతోని మట్టి కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి ఒక రక్షణ కవచంలో కాపాడుతున్నారని, ప్రపంచంలోనే భారత్ టెక్నాలజీలో ఆర్థికంగా నాల్గవ దేశంలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఉగ్రవాదులను అంతముందు ప్రపంచ దేశాలని భారత మద్దతు తెలుపుతున్నాయి అన్నారు. భారత రక్షణ కొరకు ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వానికి మద్దతు పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి,నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్,కొప్పుల ప్రశాంత్,బొక్క నర్సింహా రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అంద శ్రీరాములు యాదవ్, కోలన్ ప్రదీప్ రెడ్డి, నందకిషోర్, దేవేందర్, కొమురయ్య, వై శ్రీధర్, డియర్ స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## గంగారం యాదవ్ పుత్రుని వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆహ్వానం మేరకు వారి అన్నగారైన పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్పీ గంగారాం యాదవ్ పుత్రుని రిసెప్షన్ కు హాజరైన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్.బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బృందం.ఈ సందర్భంగా మియాపూర్ నార్నె కన్వెన్షన్ లో జరిగిన రిసెప్షన్ కు భేరి రామచంద్ర యాదవ్ హాజరై నూతన వధూవరులు చిరంజీవి రాజ్ సమీర్ యాదవ్, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి వర్షితను ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో హాయిగా జీవించాలని, నేటి సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఆశీర్వదించారు.బృందంలోని అందరూ ఆర్కే సాయన్న ముదిరాజ్తో పాటు వధూవరులను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ అష్టైశ్వర్యాలతోదసుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుడు చల్లగా చూడాలని కోరడం జరిగింది.భోజన తాంబూలాదులను స్వీకరించి పోలీస్ ఎస్పీ గంగారాంని వారి తమ్ముడు అడ్వకేట్ రమేష్ని ఆహ్వానించి నందుకు ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు నార్సింగ్ వైస్ చైర్మన్ గొల్ల వెంకటేష్ యాదవ్, యువజన విభాగం బీసీ నాయకులు హరీష్ యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి డబ్బు కొట్టు హరి బాబు యాదవ్, మెదక్ జిల్లా అధ్యక్షులు నరసింహ ముదిరాజ్, రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ముదిరాజ్ దాస్ శ్రీనివాస్ యాదవ్,రాము నర్సింగ్ ముదిరాజ్ మహిళా అధ్యక్షురాలు సరోజమ్మ మహిళా కార్యదర్శి వెంకటమ్మ, మక్బూల్ భాయ్, కొత్తగూడ కుమార్ ముదిరాజ్,అభిమానులు బీసీ కార్యకర్తలు బి సి ఐక్య వేదిక నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## బంగారు కాసులపేరు పోయిందని మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 20 (ప్రజా జ్యోతి) :** శుభకార్యానికి వెళితే తాను ధరించిన ఆభరణం చోరీకి గురైంది అంటూ తీవ్ర మనస్థాపానికి గురై ఓ గృహిణి ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ కుంట ఆగమయ్య నగర్ కాలనీ గోశిక సుధేష్ణ (28) కు అమ్మదయ కాలనీకి చెందిన నోముల ఆశీష్ కుమార్ తో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈ క్రమంలో ఈ నెల 16న నాచారంలోని స్వాగత్ ఫంక్షన్ హాల్ లో బంధువుల శుభకార్యం నిమిత్తం అక్కడకు వెళ్ళింది. తాను పెళ్లి వేడుకల్లో ఉండగానే తాను ధరించిన 7 తులాల బంగారు కాసులపేరు దొంగిలించబడింది. దాంతో గోశిక సుధేష్ణ తీవ్ర మనస్థాపానికి గురి అయింది. దీంతో మంగళవారం తెల్లవారుజామున సుమారు రెండున్నర గంటల సమయంలో తాను నివాసం ఉంటున్న బిల్డింగ్ మూడవ అంతస్తు నుండి తన బాబుతో సహా క్రిందకు దూకింది.ఇది గమనించిన కుటుంబ సభ్యులు సుదేష్ణను చికిత్స నిమిత్తం కామినేని ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా బాలుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

## మైనార్టీ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి, మే 20 (ప్రజాజ్యోతి):** మైనారిటీ మహిళ సోదరీమణులకు ఉచితంగా 200 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన పిఎసి చైర్మన్ ఆర్కెపూడి గాంధీ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్ల ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,రాగం నాగేందర్ యాదవ్, శ్రీ నార్నె శ్రీనివాస రావు,మంజుల రఘునాథ్ రెడ్డి,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి తో కలిసి 200 మంది లబ్ధిదారులకు అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా పథకం కింద మైనార్టీ సోదరీమణులకు ఉచితంగా 2 00 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమైన రోజు అని,పేద మహిళ ల జీవితాలలో వెలుగులు నింపిన రోజు అని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశంను ప్రభుత్వం కలిపించింది అని, మహిళలు తమ స్వంత కాళ్ళ పై నిలబడి కుటుంబ పోషణ కు చేదోడు వాదోడుగా ఉండదుకు ఎంతగానో ఉపయోగపడతాయి అని ,ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుటుంన్నాను అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని ,గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నారు .మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయి అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.మహిళలను అన్ని రంగాల్లో ముందు నిలిచేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి, ఏ జి ఎం పాసరి, షాజియా బేగం,నజియా బేగం మరియు మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఆధునిక పద్ధతులతో వ్యవసాయంలో మరింత లాభసాట

**యాచారం, మే 20 (ప్రజాజ్యోతి):** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మాల్, నల్లవెల్లి రైతులకు మంగళవారం మాల్ రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయంలో మారుతున్న ఆధునిక పద్ధతులకు అనుగుణంగా నూతన విధానాలను అవలంబించడం వల్ల వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుందన్నారు. రైతులు విత్తనాలను, పురుగుల మందుల కొనుగోలులో బిల్లులో పొందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సాగులో నీటి ప్రాముఖ్యత అత్యంత ప్రాధాన్యమని సాగులో నీటి వినియోగ సమర్థతను వినియోగించుకోవాలని అన్నారు. నీటి ప్రాముఖ్యత, నీటి వినియోగ సమర్థత, వరి పంటలలో పంట వైవిధ్యీకరణ, ఎరువుల వాడకం, వాటి ప్రయోజనాలు, దుష్ప్రభావాలు, పురుగుమందుల వినియోగం ఇతర అంశాలపై రైతులకు శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. వచ్చే జూన్ 2 నుండి గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ముగ్గురు రైతులకు 5 కిలోల విత్తనాలు ఇవ్వనుందని పేర్కొన్నారు. రైతులంతా కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం రైతుల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ ఉన్న మొబైల్ నంబర్ ఫోన్, పట్టాదారు పాస్ పుస్తకంతో వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద లేదా సమీపంలోని మీసేవ కేంద్రాల్లో రైతుల వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డా. అల్దాస్ జానయ్య, ఏఆర్ఐ డైరెక్టర్,శ్రీనివాస్ ఇతరులతోపాటు వ్యవసాయ సహాయ సంచాలకులు సుజాత, పిఏసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ అక్బర్, నల్లవెల్లి మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, కలకొండ అంజయ్య, మండల వ్యవసాయ అధికారి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



## డైరెక్టర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు

**చేవెళ్ల మే 20 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ మార్కెట్ కమిటీలో కొందరు పాలక వర్గ సభ్యులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఏఎంసి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, కార్యదర్శి మహేందర్ ఆరోపించారు. మంగళవారం చేవెళ్లలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు డైరెక్టర్లపై నిప్పులు చెరిగారు. వ్యవసాయ మార్కెట్ను అభివృద్ధి చేస్తుండటంతో కొంత మంది డైరెక్టర్లకు మింగుడు పడటం లేదని, దీంతో తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. ప్రతి నెలా కొంత అమౌంట్ ముట్టచెప్పాల్సిందిగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. డైరెక్టర్ల విహార యాత్ర విషయంలో ప్రభుత్వం తరపున రూ. 98 వేలు కేటాయిస్తే.. తాను సొంతంగా మరో రూ.60 వేలు ఖర్చు పెట్టడం జరిగిందని చైర్మన్ తెలిపారు. తాను పేద వాడినని, డబ్బులు లేనోడు రాజకీయం చేయొద్దా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో డబ్బులే శాశ్వతమనుకుంటే ఎకరం అమ్మి డబ్బులు ఆశిస్తున్న డైరెక్టర్లకు తలా కొన్ని ఇస్తానని స్పష్టం చేశారు. సర్వసభ్య సమావేశానికి డైరెక్టర్లకు సమాచారం ఇవ్వడం లేదని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. సమావేశానికి మూడు రోజుల ముందుగానే సమాచారం ఇవ్వడం జరిగిందని, కావాలనే సభ్యులు సమావేశానికి డుమ్మాకొట్టారని తెలిపారు. మార్కెట్లో డబ్బులు వసూలు విషయంలో తనకు ఎలాంటి సంబంధం లేదని ఈ విషయం తన దృష్టికి రాలేదన్నారు. డబ్బుల వసూళ్లలో లేనిపోని ఆరోపణలు చేయొద్దని చేతనైతే నిరూపించాలన్నారు. మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న షెట్టర్ల మధ్యన మెట్ల కోసం స్థలాన్ని వదటం జరిగిందన్నారు. త్వరలో మెట్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ స్థలంలో పక్కనే షెట్టర్లో అద్దెకు ఉన్న వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పాలక వర్గ తీర్మానంలో మెట్ల స్థలం మూసే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు.డబ్బులు తీసుకుని ఫ్రీ కాస్ట్ వేయించాడనడం సరైందని కాదన్నారు. మార్కెట్ కమిటీలో నిధులు లేని కారణంగానే షెట్టర్లో దుకాణం కొనసాగిస్తున్న వ్యక్తి తన సొంత డబ్బులు రూ. 9వేలతో ప్రెకాస్ట్ వేయించినట్లు చైర్మన్ తెలిపారు. కమిషన్ ఏజెంట్ల లైసెన్స్ రిన్యూవల్‌కు సంబంధించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు చేస్తున్న ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని, నిరూపిస్తే.. దేనికైనా సిద్ధమని స్పష్టం చేశారు.



# కార్మికులంతా సంఘటితమై ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య
- సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్
- మండల కేంద్రంలో, క్రీడా వద్ద కార్మికులతో నిరసన

**యాచారం, మే 20 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో, గున్గల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం వద్ద కార్మికులతో కలిసి మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆ నాయకులు నిరసన, ధర్నా నిర్వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య, మండల కన్వీనర్ చందు నాయక్ మాట్లాడరు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి దీర్ఘ కాల ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. కార్మిక వర్గ సంపదని రాయితీల రూపంలో రద్దు చేయడం, కార్మికులకు మాత్రం కనీస వేతనాలు ఇవ్వకుండా భద్రత కల్పించడం లేదని మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ ఇంకోవైపు నిరోద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రజా ధనాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే బిజెపికి దేశభక్తి గురించి మాట్లాడే కనీస అర్హత లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర కార్మిక డిమాండ్లతో జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులు కర్షకులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులతో పాటు కార్మికులు ఉన్నారు.

# పైలెట్ ప్రాజెక్ట్ క్రింద డివిజన్లో దోమల నివారణ

**ఒకేసారి 10 ఫాగింగ్ మిషన్లతో ప్రారంభం**

**కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలతో ప్రజల ఆరోగ్య సూచనల ప్రకారం, ఎంచుకున్న ప్రతి జోన్‌లోని పైలెట్ ప్రాజెక్ట్ కింద, ఒక డివిజన్‌లోని ఒకే సర్కిల్ లో అన్ని పోర్టబుల్ మరియు వెహికల్ మౌంటెడ్ మెషిన్‌తో ఒకే రోజులో చేసే విధానమైన ఫాగింగ్ కార్యకలాపాలను ఎన్టమాలజీ అధికారులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి కాస్మోపాలిటన్ కాలనీ మెడ్ ప్లస్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ క్రింద 8 పి ఎం ఎఫ్ మరియు 2 వి ఎం ఎఫ్ తో రెండు రోజుల్లో డివిజన్ మొత్తం ఫాగింగ్ చేసే విధంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ యొక్క యాక్షన్ ప్లాన్ వ్యూహం రచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలలో ఎన్టమాలజీ అధికారులు ఎస్ ఈ మాధవరెడ్డి, ఏఈ రవీంద్రారెడ్డి, ఈ ఎఫ్ ఏ ప్రసాద్ మరియు కాస్మోపాలిటన్ కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ, కొత్త రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# బిల్లులు ఇవ్వకుండా సోషల్ ఆడిట్ ఎలా నిర్వహిస్తారు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య
- ప్రజా వేదికలో పిడికి మెమొరాండం అందజేత
- కూలీల సమస్యలకు నిరసనగా నాయకుల బైఠాయింపు




**యాచారం, మే 20 (ప్రజాజ్యోతి):** సోషల్ ఆడిట్ ప్రజావేదికను బహిరంగంగా నిర్వహించకుండా మీటింగ్ హాల్లో నిర్వహించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య అన్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ నాయకులు మంగళవారం ఐకెపిలో నిర్వహించిన ప్రజా వేదికలో బైఠాయించి ధర్నా నిర్వహించి అనంతరం పిడికి వినతి అందజేశారు. కూలీలకు సకాలంలో డబ్బులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీలో 12,000 మంది కూలీలు పనిచేస్తుండగా క్రమంగా వీరి సంఖ్య తగ్గి 2,000 మంది కూలీలు మాత్రమే పనిచేస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు రెండు నెలలుగా బిల్లులు చెల్లించకపోగా సోషల్ ఆడిట్ ఎలా నిర్వహిస్తారని అధికారులను నిలదీశారు. 2000 మంది మాత్రమే పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో వసతుల కల్పన కరువైందని అన్నారు. వసతుల కల్పన అగమ్య గోచరంగా ఉంటే కూలీలకు జాబ్ కార్డులు ఇవ్వడం లేదన్నారు. కొన్ని గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక సీనియర్ మేట్లు పనిచేస్తున్నారని అన్నారు. సీనియర్ మేట్లను ఎఫ్ఏలుగా ప్రమోట్ చేయాలన్నారు. సీనియర్ మెట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వడంతో పాటు కూలీల ఇతర సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ లోని ట్రంకులైన్, డ్రైనేజీ పనులు కూడా వేగంగా పూర్తి చేయాలి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఖైరతాబాద్ లోని వారి కార్యాలయంలో కలిశారు. జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి బానోతు సుజాత నాయక్ కలిసి ఎల్బీనగర్ నియోజకవర్గంలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను ఎండి అశోక్ రెడ్డి వివరించారు. పెరుగుతున్న కాలనీలు, జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ పైప్ లైన్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని కోరుతూ.. వినతి పత్రాలు అందజేశారు. నియోజకవర్గంలో పలు కాలనీలకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దాదాపు 40 కాలనీలలో డ్రైనేజ్ పైపులైన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని ఆ వినతి పత్రంలో కోరారు. కొన్ని కాలనీలో పాతలైన్ల స్థానంలో కొత్త లైన్లు వేయాలని సూచించారు. మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ లోని స్వాతి రెసిడెన్సి నుంచి బాలాజీ నగర్ వరకు జరుగుతున్న ట్రంక్ లైన్ పనుల్లో జాప్యాన్ని ఎండి గారి దృష్టికి తీసుకెళ్లి. వేగంగా పనులు పూర్తి చేయించాలని సూచించారు. బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బృందావన్ మిడోస్ కాలనీ డ్రైనేజీ పనులు కూడా తొందరగా పూర్తి చేయించాలని కోరారు. అంతేకాకుండా బియన్ రెడ్డి నగర్ డివిజన్ సాహెబ్ నగర్ సమీపంలోని 21 కాలనీలకు డ్రైనేజీ ట్రంక్ లైన్ వ్యవస్థ లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి డ్రైనేజీ సదుపాయం కల్పించేందుకు ట్రంక్ లైన్ ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని సూచించారు. సరూర్నగర్ చెరువు వద్ద ఎస్టీపీ నిర్మాణం చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎండి ఆయా పనులకు దశలవారీగా నిధులు మంజూరు చేసి పనులు చేపడతామని పేర్కొన్నారు. ఉప్పల్ , మేడ్చల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు మందుల పరమేశ్వర్ రెడ్డి , వజ్రేష్ యాదవ్ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి స్వర్ణరాజ్ శివమణి తదితరులు ఉన్నారు.



**డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయాలని కోరిన కాలనీలు**

మన్సూరాబాద్ లోని శ్రీకృష్ణ హిల్స్, బీఎన్ రెడ్డి నగర్ లోని సౌభాగ్యనగర్, టీచర్స్ కాలనీ, కొత్తపేట డివిజన్లోని న్యూ మారుతి నగర్, నాగోల్ డివిజన్లోని రాక్ హిల్స్ కాలనీ, వనస్థలిపురం డివిజన్లోని శ్రీకృష్ణ కాలనీ, అమరావతి రెస్టారెంట్ ఏరియా, కృష్ణానగర్, సద్గురు నగర్ , శక్తి నగర్, హయత్ నగర్ డివిజన్లోని బిబిసి కాలనీ, వాసవి కాలనీ, , హస్తినాపురం డివిజన్లోని ఇంద్రప్రస్థ కాలనీ, గోకుల్ ఎంక్లేవ్ ఫేజ్ -2, గ్రీన్ ల్యాండ్స్ కాలనీ, ఈదులకంటి రామ్ రెడ్డి గార్డెన్స్, పద్మావతి కాలనీ, డీఆర్డీ ఎల్, విశ్వేశ్వరయ్య కాలనీ, అగ్రికల్చర్ కాలనీ, రెడ్డి కాలనీ, డైమండ్ కాలనీ, భూపేష్ గుప్తా నగర్, నందనవనం, వాంబే కాలనీ, ఎస్ సి బి కాలనీ, వెంకట సాయి కాలనీ, విజయదుర్గ కాలనీ సూర్య టౌన్షిప్, శ్రీ దత్త నగర్, లింగోజిగూడ డివిజన్లోని తపోవన్ కాలనీ, ఎస్బిహెచ్ కాలనీ, శాతవాహన నగర్, మైత్రి నగర్, త్రిమూర్తి నగర్, గ్రీన్ పార్క్ కాలనీ, కాకతీయ కాలనీ, కామేశ్వర కాలనీ, దానాపూర్, విష్ణు గల్లి, నవోదయ కాలనీలలో డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని అన్నారు

# జలమండలి ఉద్యోగులు కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 20 (ప్రజా జ్యోతి)** తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ మంగళవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలమండలిలోని ఉద్యోగులు కార్మికుల సమస్యలను వివరించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఉద్యోగులకు పెండింగ్ ప్రమోషన్స్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం, ఉద్యోగ భద్రత కల్పించడం తదితర అంశాలపై ఆయన చర్చించారు.





# టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**చేవెళ్ల మే 20(ప్రజా జ్యోతి):** టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి రామేశ్వరరావు అన్నారు. చేవెళ్ల పార్లమెంట్, అసెంబ్లీ పరిధిలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ నాయకుల సమావేశాన్ని టిడిపి జిల్లా సీనియర్ నాయకులు కాసుల సుభాన్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ రామేశ్వరరావు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని అన్నారు. టిడిపి పార్టీ అంటే బడుగు బలైన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన పార్టీ అని గుర్తు చేశారు.

**చేవెళ్ల టిడిపి మండల కమిటీ ఎన్నిక**

చేవెళ్ల టిడిపి పార్టీ మండల అధ్యక్షునిగా లొంక రాములు గౌడ్ ఉపాధ్యక్షులుగా కాసుల శివకుమార్ గౌడ్ ప్రధాన కార్యదర్శి దండు మాణిక్యం కార్యనిర్వాహ కార్యదర్శిగా అశోక్ గౌడ్ గాజుల గూడెం వెంకటస్వామి ఫతేపురం కృష్ణ కార్యదర్శులుగా అప్ప రెడ్డిగూడెం బాలరాజ్ ఇబ్రహీంపల్లి చందు మంగలి జంగయ్య కోశాధికారిగా పెద్ద సాయిలు యాదవ్ ఎన్నుకున్నామని వారికి ఇన్చార్జ్ నిమక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చనువల్లి చంద్రశేఖర్ రెడ్డి, గూడెపు రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ బోర్ పనులు ప్రారంభం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ స్వామి వివేకానంద పార్కులో 8,10,000 లక్షల రూపాయలతో మంజూరైన నూతన వాటర్ బోర్ పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు జగన్ రెడ్డి, శ్రీధర్ రావు, వీరస్వామి గౌడ్, శరత్ కుమార్, జైపాల్ రెడ్డి, నరసింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, సుధీర్, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి మరియు యు బి డిసూపర్వైజర్ రాజేష్ మరియు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని

**వినతి పత్రం సమర్పించిన జిల్లా కార్యదర్శి ఉప్పరి మల్లయ్య**

**యాలాల్ మే 20 ప్రజా జ్యోతి:** యాలాల మండల కేంద్రంలో తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గత ప్రభుత్వం యాలాల మండలానికి 50 లక్షల నిధులతో అంబేద్కర్ భవనం మంజూరు అయింది. ఇప్పటివరకు శిలాఫలకానికే పరిమితమైంది.తక్షణమే అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో గౌరవ ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎమ్మెల్యే గారు స్పందించి ఖచ్చితంగా అంబేద్కర్ భవనం నిర్మాణం అతి త్వరలో నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవనూరు ప్రవీణ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ రైతులకు యంత్ర పరికరాలపై నైపుణ్య శిక్షణ

**చేవెళ్ల మే 20(ప్రజా జ్యోతి):** మహిళా రైతులకు యంత్ర పరికరాలపై నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని చేవెళ్ల మండల పరిధిలో కుమ్మెర గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ యంత్రాల పరిరక్షణ సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. పి. రాజయ్య, ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. లక్ష్మణ్, ఆదర్శ రైతు వీరేశం లు పాల్గొని మహిళల శ్రమ తగ్గించే పరికరాలపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. వ్యవసాయం పై ఆధారపడ్డ మహిళలకు చిన్నపాటి వ్యవసాయ పరికరాలు పరిచయం చేయడం ద్వారా శారీరక శ్రమను తగ్గించడంలో వ్యవసాయ పనుల్లో ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వ్యవసాయ మహిళల ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకొని, వరికి తగిన శ్రమ తగ్గించే పరికరాలపై శిక్షణ ఇచ్చారు. మహిళా రైతుల యంత్రాల నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని దక్షిణ ప్రాంత వ్యవసాయ యంత్రాల శిక్షణ పరీక్షణ సంస్థ అనంతపురం జిల్లా,ఆంధ్రప్రదేశ్ వారి సహకారంతో వ్యవసాయ యంత్రాలు పరిరక్షణ సంస్థ, ప్రొఫెసర్ జయశంకర్



విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్, హైదారాబాద్ వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. పి. రాజయ్య, ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. లక్ష్మణ్ మరియు సీనియర్ టెక్నీషియన్ భాస్కర్ రావు పాల్గొని మహిళలకు ప్రాక్టికల్ డెమోలను చూపించారు. శిక్షణ తదనంతరం మహిళలు వ్యవసాయ మేలుకువలతో శ్రమ తగ్గి, అధిక ఆధాయం సమకూరు తుందన్నారు. దానితో మహిళలకు ఆర్థికంగా ఆధాయం సమకూరు తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించటం లక్ష్యంగా ప్రభుత్వం సహాయ, సహకారం అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల రైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# రైస్ మిల్లు గోదాములలో వడ్ల లారీలను త్వరగా దింపుకోవాలి

**వనపర్తి ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి):** గోదాముకు, రైస్ మిల్లుకు వచ్చిన వడ్ల లారీలను త్వరగా దింపుకొని పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని లక్ష్మీ ఆగ్రో టెక్ గోదాము, రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. గోదాము ముందు వడ్ల లోడుతో నిలబడి ఉన్న 7-8 లారీలను చూసిన కలెక్టర్ త్వరగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, హమాలీల సంఖ్యను పెంచాల్సిందిగా ఆదేశించారు. అనంతరం వచ్చిన వడ్ల నుండి ఎంత శాతం బియ్యం వస్తుంది, తరుగు ఏమైనా తీస్తున్నారా అని ట్రక్ షీట్ రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వచ్చిన లారీలను త్వరగా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మిల్లరును ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ళు**

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆత్మకూరు, అమరచింత లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ,ప్రత్యేక అధికారుల ద్వారా సర్వే చేసిన వివరాలను పరిశీలించారు. మొదటి విడతలో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా



గ్రౌండింగ్ చేయించాలని ఆదేశించారు. రెండవ విడతకు సంబంధించి స్క్రూటినీ పూర్తి చేసి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలోనూ అర్హత లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి వీలు లేదని, ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఒకే ఇంటి ముందు ఇద్దరు కంటే ఎక్కువ మంది ఫొటోలు దిగి పెట్టడం, ప్లాట్ ముందు ఫోటోలు దిగింపెట్టడం వంటివి గమనించడం జరిగిందని ఇలాంటి వారి పేర్లు సిఫారసు చేయవద్దని ఆదేశించారు. తహసిల్దార్ చాంద్ పాషా,ఎంపీడీఓ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి

**వనపర్తి ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి):** రైతులకు సేంద్రీయ వ్యవసాయం అవగాహన కల్పించి ప్రోత్సహించాలనీ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం మిరాస్పల్లి వద్ద ఉన్న కొండా రెడ్డి సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో ఎలాంటి రసాయన ఎరువులు, పిచికారీలు వాడకుండా 20 ఎకరాల్లో రైతు సాగు చేస్తున్న



వంగడాలను పరిశీలించారు. ఎలాంటి ఎరువులు వాడుతారు, ఎరువులు ఏ విధంగా తయారు చేస్తున్నారు, ఏ రకమైన వ్యవసాయం చేస్తున్నారు, లాభం ఎలా గడిస్తున్నారు అనే అనేక అంశాలను కలెక్టర్ రైతు కొండా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ రంగంలో ఇంత సాంకేతికత, నైపుణ్యం ఎక్కడి నుండి పొందారు అని రైతును ప్రశ్నించారు. ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సాగు చేస్తున్న మామిడి, బత్తాయి, జామ, బొప్పాయి, ఇతర అంతర్గత పంటలను పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జిల్లాలోని ఇతర పెద్ద రైతులను చూపించి సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా పామాయిల్ సాగు వైపు రైతులను మళ్లించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి, రైతు కొండారెడ్డి తదితరులు ఉన్నారు.



## సైనికులకు బాసటగా నిలుద్దాం

**చేవెళ్ల మే 20(ప్రజా జ్యోతి):** దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలు కోల్పోయిన సైనిక అమరవీరులకు దేశ ప్రజలంతా బాసటగా నిలవాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని శంషాబాద్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరంగా యాత్ర కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో చేవెళ్ల బిజెపి నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా ప్రజలంతా తిరంగా యాత్రలతో సైనికులకు బాసటగా నిలుస్తున్నారు. దేశ రక్షణలో సైనికుల త్యాగాలు గొప్పవని అన్నారు. దేశ ప్రధాని మోడీ సారధ్యంలో త్రివిధ సైనిక బలగాలతో దేశం పటిష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యటించి ధరణి పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి):** మదనపూర్ మండలం, ద్వారక నగర్ గ్రామంలో దాదాపు సంవత్సర కాలం నుండి పెండింగ్ లో ఉన్న ధరణి పెండింగ్ కేసును మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్వయంగా మోకా మీదికి వెళ్ళి రెవెన్యు అధికారులు, గ్రామస్తులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కొత్తకాపు రామయ్య తండ్రి పేరు చిన్నయ్య భూమిని గతంలో ఉన్న రెవెన్యూ అధికారి నోషనల్ ఖాతాగా మార్చడంతో సదరు భూ యజమాని ధరణిలో దరఖాస్తు చేసుకున్నారు. అట్టి భూమిని రెవెన్యూ అధికారులతో సర్వే చేయించిన అనంతరం కొత్తకాపు రామయ్యకు చెందిన 25 గుంటల భూమిని నోషనల్ ఖాతా నుండి తొలగించి పట్టా భూమి గా మార్చుతూ పంచనామా చేయించారు. ఇక నుండి వ్యవసాయం చేసుకోవాలని కలెక్టర్ రైతును సూచించారు. భూ సమస్య పరిష్కరించినందుకు రైతు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. తహసీల్దార్ అబ్రహం లింకన్, గిర్దావర్ రాజేశ్వరి, సర్వేయర్ సుచరిత గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిజాముద్దీన్ ను పరామర్శించిన రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



**కల్వకుర్తి, మే 20 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండలం మార్చాలకు చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ నిజామోద్దీన్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, పీసీసీ కార్యదర్శి, మిడ్జిల్ జడ్పీటీసీ సభ్యులు గౌస్ రబ్బానీ లు వారింటికి వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కోసం దాదాపుగా 40 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్న నిజామోద్దీన్ త్వరలో కోలుకోవాలని ప్రజల మధ్యకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో దస్తగీర్,ఆవ గణేష్,మాజీ వార్డు సభ్యులు గౌసుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడతాం

**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు**



**కల్వకుర్తి, మే 20 (ప్రజా జ్యోతి):** కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసేటందుకోసం నాలుగు లేబర్ కోడ్లని అమలు చేయాలని చూస్తున్నదని దాన్ని తిప్పికొట్టేందుకు కార్మికవర్గం సన్నద్ధమైనదని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు తెలియజేశారు. బిజెపి కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సార్వత్రిక సమ్మె నిర్వహించాలని 10 కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో జిల్లాలలో మండల కేంద్రాల వరకు సమావేశాలు సభలు జరిపి విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగినది దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృశ్య సమ్మె జూలై 9కి వాయిదా పడినది అందువలన ఈరోజు మండల కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని కార్మిక సంఘాల పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో కల్వకుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 2019 ,2020 లోనే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తెచ్చినప్పటికీ కార్మిక వర్గ ప్రతిఘటన వలన వాటి అమలుకు సాహసించలేదని ఇప్పుడు కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మతోన్మాద పాలకులు ఈ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారని ఈ లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం అనుసరించే కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నాలుగు కోడ్లలో పారిశ్రామిక సంబంధాల కోడ్ కీలకమైందని ట్రేడ్ యూనియన్ చట్టం 1926, ఇండస్ట్రియల్ ఎంప్లాయ్మెంట్( స్టాండింగ్ ఆర్డర్స్) 1946, పారిశ్రామిక వివాదాల చట్టం 1947, ఈ మూడు చట్టాలు రద్దుచేసి ఈ పారిశ్రామిక సంబంధాల కోడ్ రూపొందించారని ఈ కోడ్ అమల్లోకి వస్తే పాత మూడు చట్టాలు రద్దు అవుతాయని అన్నారు. పర్మనెంట్ ఉద్యోగాల వ్యవస్థ స్థానంలో తాత్కాలిక ఉద్యోగాల వ్యవస్థని నెలకొల్పటానికి బాటలువేసిందని ట్రేడ్ యూనియన్లు, కార్మికుల, ఉద్యోగుల సంఘటితశక్తిని బలహీనపరచడం జరుగుతుందని యాజమాన్యాలకు కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేందుకు ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పద్ధతి దారితీస్తుందని అన్నారు. ఇలాంటివి చాలా ఉన్నాయని అందుకే లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడాల్సిన అవసరం ఉన్నదని జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శంకర్ మల్లేష్ రాములు లక్ష్మమ్మ ఆశా వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి అధ్యక్షురాలు రఫీకా సుల్తానా, భాగ్యలక్ష్మి, శైలజ, స్వాతి, హసీనా, మజీమున్నీసా, సుభద్ర, మంజుల, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్ అంగన్వాడీ యూనియన్ నాయకురాలు అలివేల తదితరులు పాల్గొన్నారు.

# గత యాసంగి కంటే ఈ సీజన్ లో 6.5 రెట్లు అధికంగా కొనుగోలు

**మహబూబ్ నగర్, మే -20 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) :** గతం కంటే 6.5 రెట్లు వేగవంతంగా రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ మే 20 నాటికి 2023-24 లో 110 కొనుగోలు కేంద్రాల ద్వారా 19052 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ప్రస్తుత సంవత్సరం 192 కొనుగోలు కేంద్రాల ద్వారా 23 వేల 410 మంది రైతుల నుంచి 289.75 కోట్ల విలువ గల లక్షా 24వేల 890 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి 17 వేల 587 మంది రైతులకు 212 కోట్ల 60 లక్షల చెల్లింపులు పూర్తి చేశామని, మిగిలినవి కూడా 2 రోజులలో చెల్లింపులు జరుపుతామని అన్నారు. మే 20 నాటికి గతం కంటే 6.5 రెట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో రైతులకు వడ్ల డబ్బులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు 500 క్వింటాలుకు బోనస్ ప్రకటించడంతో పెద్ద ఎత్తున పంట సాగు జరిగిందని అన్నారు. పండించిన వడ్లను దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా చెల్లింపు తో లబ్ది పొందుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో కొనుగోలు చేసిన లక్షా 24 వేల 890 మెట్రిక్ టన్నుల ధాన్యంలో సన్న రకం ధాన్యం 85 వేల 760 మెట్రిక్ టన్నుల ఉందని, వీటికి ఇప్పటి వరకు రైతులకు 42.88 కోట్ల రూపాయల బోనస్ ప్రభుత్వం త్వరలో చెల్లించడం జరుగుతుందని అన్నారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోనీ రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామని, కొనుగోలు కోసం 47.5 లక్షల గన్నీ బ్యాగ్స్ అవసరం ఉండగా ఇప్పటికే 39.50 లక్షల బస్తాలను కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచామని, మిగిలిన బస్తాలను కూడా గోదాముల్లో సిద్ధంగా ఉంచామని అన్నారు. రాబోయే 15 రోజుల్లో మిగిలిన ధాన్యాన్ని సేకరించి మిల్లులకు తరలించే కార్యాచరణ ను రూపొందించామని, వర్షాల వలన ధాన్యం ఎక్కడ పాడవకుండా మార్కెటింగ్ శాఖ ద్వారా అవసరమైన టార్పాలిన్ కవర్లను పంపించామని అన్నారు. రాబోయే రోజుల్లో వడగండ్లతో కూడిన అకాల వర్షాలు పడే అవకాశం ఉందని తడవకుండా సురక్షితంగా నిల్వ చేసేందుకు కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు నిరంతరం స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి నాయక్

**వనపర్తి ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి):** పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిపోయిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి. రవి నాయక్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులతో ఇరిగేషన్ భూసేకరణ అంశము పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వర్షాకాలం వచ్చేస్తే రైతులు పంటలు వేసుకుంటారని అప్పుడు సర్వే చేయడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. అందువల్ల వారం పదిహేను రోజుల్లో మిగిలిపోయిన భూసేకరణకు సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వే చేసేందుకు సర్వే ల్యాండ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వెళ్లి పూర్తి చేయాలని ఆదేశించారు. గోపాలపేట, బుద్దారం, ఘనపూర్, రేవల్లి తదితర మండలాల్లో చేయాల్సిన భూసేకరణ పై కూలంకషంగా చర్చించారు. రైతులను ఒప్పించి సర్వే పూర్తిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో ఇరిగేషన్ కు సంబంధించి భూసేకరణ సకాలంలో పూర్తి చేసి ఆయకట్టు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. 15 రోజుల్లో సర్వే చేయించి అవార్డు స్టేజి కి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# భూ సేకరణ, పునరావాస పనులు వేగవంతం చేయాలి
## : ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి.రవి నాయక్

**మహబూబ్ నగర్ మే 20 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) :** జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగు నీటి ప్రాజెక్ట్ లు, ఎత్తి పోతల పథకాల భూ సేకరణ, పునరావాస పనులు వేగవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని వి.సి.హాల్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి పాల మూరు- రంగా రెడ్డి ఎత్తిపోతల పథకం లో భాగంగా నిర్మిస్తున్న ఉదండ పూర్ రిజర్వాయర్ నిర్మాణం భూ సేకరణ,ఆర్%ఉ%ఆర్ పనులను,కోయిల్ సాగర్,మహాత్మా గాంధీ ఎత్తి పోతల పథకాల భూ సేకరణ పైఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, మిషన్ భగీరథ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఉదండ పూర్ రిజర్వాయర్ నిర్మాణం లో భాగంగా జడ్చర్ల మండలం లోని వల్లూర్, ఉదండ పూర్, తుమ్మలకుంట తండా, రేగడి పట్టి తండా, చిన్న గుట్ట తండా, ఒంటి గుడిసె తండా, శామగడ్డ తండా లు ముంపుకు గురవుతున్నట్లు అధికారులు వివరించారు జడ్చర్ల మండలం లోని ఖానాపూర్, ఉదండ పూర్,వల్లూరు,పోలేపల్లి, కిస్టారం రెవెన్యూ గ్రామాలు,నవాబ్ పేట మండలం లోని తీగల పల్లి,కార్ కొండ, సిద్దోటం రెవెన్యూ గ్రామాల్లో 4887.035 ఎకరాల వ్యవసాయ భూముల భూ సేకరణకు గాను 4876.185 ఎకరాలు భూ సేకరణ చేసినట్లు,ఉదండ పూర్ రెవెన్యూ గ్రామం లో 1453.33 ఎకరాల కు గాను 1443.09 ఎకరాలు సేకరించినట్లు,10.24 ఎకరాలు భూ సేకరణ చేయ వలసి ఉందని వివరించారు. వల్లూర్,ఉదండ పూర్, తుమ్మలకుంట తండా, రేగడి పట్టి తండా, చిన్న గుట్ట తండా, ఒంటి గుడిసె తండా, శామగడ్డ తండా, పోలేపల్లి ఆవాస ప్రాంతాల్లో 1954 గృహాలు 60 ఎకరాల 26 గుంటలు సేకరణకు నోటీఫై చేసినట్లు తెలిపారు. 667 గృహాలకు అవార్డ్ పాస్ చేసినట్లు, 510 గృహాలకు టోకెన్ లు జనరేట్ చేసినట్లు,ఇంకా బ్యాలెన్స్ 161 గృహాలకు టోకెన్ లు జనరేట్ చేయ వలసి ఉందని తెలిపారు. ఆర్%ఉ%ఆర్ కింద తుమ్మల కుంట తండా, రేగడి పట్టి తండా,చిన్న గుట్ట తండా, శామగడ్డ తండా, ఒంటి గుడిసె తండా, తండా, పోలేపల్లి నిర్వాసిత



కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించినట్లు తెలిపారు. జడ్చర్ల మండలం లోని వల్లూర్, ఉదండ పూర్, తుమ్మలకుంట తండా, రేగడి పట్టి తండా, చిన్న గుట్ట తండా, ఒంటి గుడిసె తండా, శామగడ్డ తండా, పోలేపల్లి గ్రామాల నిర్వాసితులకు జడ్చర్ల మండలం లోని పోలేపల్లిలో 125.13 ఎకరాలను,జడ్చర్ల లో 149.19 ఎకరాలు మొత్తం 274.32 ఎకరాలను పునరావాస కాలనీలుగా(ఆర్%ఉ%ఆర్ సెంటర్) ప్రతి పాదించి నట్లు తెలిపారు.

**పనులు ప్రగతి లో ఉన్నవని తెలిపారు**

ఆర్%ఉ%ఆర్ లొకేషన్ 1,2 లలో మౌలిక వసతుల పనులు చేపట్టి నట్లు తెలిపారు. లొకేషన్ 1 లో లాండ్ లెవలింగ్, సైడ్ డ్రైన్ లు,ప్లాట్ ల లెవలింగ్,ప్లాట్ ల గుర్తింపు నంబరింగ్ తో స్టోన్ వేయటం,విద్యుత్ పనులు పూర్తి చేసినట్లు, అంతర్గత రహదారుల పనులు ప్రగతి లో నున్నట్లు తెలిపారు.ఆలొకేషన్ 2 లో లాండ్ లెవలింగ్, సైడ్ డ్రైన్ లు,ప్లాట్ ల లెవలింగ్,ప్లాట్ ల గుర్తింపు నంబరింగ్ తోస్టోన్ వేయటం పనులు,విద్యుత్ పోల్ లు 50 శాతం పైగా పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.వల్లూరు,ఉదండ పూర్ ఆర్%ఉ%ఆర్ సెంటర్ లో పి హెచ్. సి, అంగన్వాడీ,పాఠశాల భవనాలు ,గ్రామ పంచాయతీ భవనం, బస్ షెల్టర్, ఫంక్షన్ హాల్, కమ్యూనిటి భవనాలు పనులు, టెంపుల్ మొదలు పెట్టవలసి ఉందని అన్నారు



# భూ భారతి దరఖాస్తులను జూన్ 2 లోగా పరిష్కరించాలి

**వనపర్తి ప్రతినిధి, మే 20 (ప్రజా జ్యోతి):** పైలెట్ ప్రాజెక్ట్ మండలంగా తీసుకున్న గోపాల్పేట మండలంలోని భూ భారతి దరఖాస్తులను జూన్ 2 లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో భూ భారతి చట్టం అమలును గోపాల్ పేట మండలాన్ని పైలట్ ప్రాజెక్టు గా తీసుకొని మే 5 నుండి 13 వరకు ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోగా మొత్తం 573 దరఖాసులు వచ్చాయి. అందులో 155 సెక్సేషన్, 131 సాదా బైనామా, పెండింగ్ మ్యుటేషన్, అసైన్మెంట్ మొదలగు దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ జూన్ 2 లోగా పరిష్కరించాల్సి ఉందన్నారు. తహసిల్దార్ లాగిన్ లో పరిష్కారం అయ్యే వాటిని త్వరగా పరిష్కరించి ఆర్డీఓ లాగిన్ కు సంబంధించి, కలెక్టర్ ద్వారా పరిష్కరించాల్సినవి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని తహశీల్దార్లు ఆదేశించారు. జూన్ 2 నుంచి జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో భూ భారతి చట్టం అమలు చేసేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉంటుందని అందుకు తగిన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, గోపాల్పేట్ తహసిల్దార్ పాండు నాయక్, రాజు సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలి

**నాగర్ కర్నూల్, మే 20 ప్రజా జ్యోతి :** జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగ్గ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలనీ లోక్ అదాలత్ సెక్రటరీ నసీమ్ సుల్తానా అన్నారు. మంగళవారం స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ప్రాంగణంలో వచ్చే జూన్ 14 రెండవ శనివారం నాడు నిర్వహింపబడు జాతీయ లోక్ అదాలత్ గురించి బార్ అసోసియేషన్, %ూ-ూ, ్ూూ% లు, పోలీసు శాఖ,బ్యాంకు అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా నసీం సుల్తానా,సెక్రటరీ,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ,నాగర్ కర్నూల్ మరియు %ఉ%. ఉపనిషద్వాణి,చైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవా అధికార సంఘం కొల్లాపూర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఇందులో లోక్ అదాలత్ సెక్రటరీ నసీం సుల్తానా గారు మొదటగా బార్ అసోసియేషన్లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ,న్యాయవాదులు పెండింగులో ఉన్న రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు మరియు సివిల్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం కోర్టు హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో రామ లక్ష్మమ్మ,మల్లయ్య,ముబీన్, సతీష్,గోకారి, రామన్ గౌడ్,ఎక్సైజ్ అధికారులు, పోలీసు కానిస్టేబుల్స్, లోక్ అదాలత్ సిబ్బంది కేశవ రెడ్డి,భోగ హరికృష్ణ హాజరయ్యారు.

# ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన వారందరూ ఇంటర్మీడియట్ లో చేరేలా చూడాలి జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 20:** పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఇంటర్మీడియట్ లో చేరేలా చూడాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. మంగళవారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసి పాసైన వారందరూ ఇంటర్మీడియట్లో చేరేలా చూడాలని, ఇంటర్ లో చేరేందుకు పదో తరగతి పూర్తయిన విద్యార్థులకు ఫోన్ ద్వారా సంప్రదించి వారు ఏ కళాశాలలో చేరాలనుకుంటున్నారో ఆ వివరాలను తెలుసుకోవాలని అన్నారు. వ్యక్తిగతంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారిని ఇంటర్మీడియట్ లో చేర్పించాలని సూచించారు. విద్యార్థుల ఫోన్ నెంబర్ వంటి వివరాలను సంబంధిత పాఠశాలల నుండి తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేయాలని, ఇంటర్ లో పాస్ పర్సంటేజ్ తక్కువగా వచ్చిన దాని గురించి సంబంధిత ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ లను ఎందుకు తక్కువగా వచ్చిందో తెలుసుకొని వచ్చే సంవత్సరానికి ఇంప్రూవ్ చేయాలని అన్నారు. చదవడం, రాయడం రాని విద్యార్థుల మీద మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని. కళాశాలలో స్లిప్ టెస్ట్ లు, యూనిట్ టెస్ట్ లు, స్టడీ హవర్లను నిర్వహించాలని నిర్వహించాలని అన్నారు.విద్యార్థులకు తెలుగుతోపాటు ఇంగ్లీష్, హిందీ భాషలలో రాయడం చదవడం రావాలని అన్నారు. నిరక్షరాస్యులను ముఖ్యంగా మహిళలకు అక్షరాస్యులుగా మార్చడానికి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లోని అక్షరాస్యులు అయిన మహిళలు, విద్యార్థులు



ఉద్యోగులు ఉల్లాస్ యాప్ లో రిజిస్టర్ అయిన అనంతరం వారికి పుస్తకాలను ఇవ్వడం జరుగుతుందని. ఇంటర్, డిగ్రీ చదువుకున్న వారి యొక్క పిల్లలు లేదా వాలంటీర్ల ద్వారా వారికి ఈ వందరోజుల కోర్స్ నేర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఉల్లాస్ అడల్ట్ ఎడ్యుకేషన్ ముఖ్య ఉద్దేశం నిరక్షరాస్యులను అక్షరాస్యులు చేయడమే అని కలెక్టర్ తెలిపారు. రెగ్యులర్ గా పాఠశాలకు వెళ్లడానికి వీలుకాని వారు తెలంగాణ ఓపెన్ పాఠశాల సంస్థ ద్వారా 10వ తరగతి మరియు ఇంటర్ కళాశాలలో చదువుకునేందుకు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ అడ్మిషన్ ద్వారా చేరవచ్చని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు ను పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెవిటి, మూగ, అంధ లాంటి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి వారిని సమీపంలో గల భవిత కేంద్రాలలో చేర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# ఉమ్మడి సభలో ప్రకటించిన లక్ష కోట్లు ఎక్కడ?



**నాగర్ కర్నూల్ మే 20 ( ప్రజా జ్యోతిపతి):** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నారాయణపేట బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన లక్ష కోట్లు నిధులు ఎక్కడ.. అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం అచ్చంపేట పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో సీఎం రేవంత్ రెడ్డి నల్లమల్ల డిక్లరేషన్ పై ఇప్పటివరకు ప్రకటించిన డిక్లరేషన్లు ఆగమయ్యాయి కొత్తగా నల్లమల్ల ప్రాంతంలో డిక్లరేషన్ ప్రకటించడం హాస్యాస్పదం అని రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి విరుచుకుపడ్డారు. పథకాలపై డిక్లరేషన్లు కాదని అమలు చేసే విధంగా డెడికేషన్ కావాలని వారు హితవు పలికారు. నిన్న నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం లో జరిగిన ఇందిరా సౌర గిరి జలవికాస పథకం ఎన్నికల స్టంట్ మాత్రమేనని నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా బహిరంగ సభలో నల్లమల్ల అభివృద్ధిపై కానీ ఉమామహేశ్వర చెన్నకేశవ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి హామీ ఇవ్వకుండా దాటివేత ధోరణి అవలంబించారని జిల్లా అధ్యక్షుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. నల్లమల్ల కోర్ ఏరియా లోతట్టు ప్రాంతంలో చెంచుల జీవిత శైలి లో మార్పు రాలేదని లోతట్టు ప్రాంతం పెంటలలో ప్రభుత్వపరంగా ఎలాంటి ఆస్పత్రులు లేకపోవడం ద్వారా సకాలంలో వైద్యం అందక లోతట్టు ప్రాంతం నుంచి అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి సకాలంలో రాక చెంచులు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అదేవిధంగా తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు ఇంటర్ కనెక్టివిటీ కృష్ణా నది బ్రిడ్జిపై కూడా స్పష్టత ఇవ్వలేదని, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరిన ఏ అభివృద్ధి పనుల పైన స్పష్టత ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డిదాటవేత ధోరణి అవలంబించారని జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు దుయ్యబట్టారు. అదేవిధంగా ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల పేర్లను మార్చి హంగామా సృష్టించి, ఇంద్ర సౌరగిరి జల పథకాన్ని ప్రారంభించి నల్లమల్ల డిక్లరేషన్ ప్రకటించడంఎ హాస్యాస్పదమన్నారు. నిజంగా నల్లమల్ల ప్రాంత అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే చెన్నకేశవ ప్రాజెక్ట్ మద్దిమడుగు, కృష్ణానది ఏరు వద్ద తీగల వంతెన అచ్చంపేటలో డిగ్రీ కాలేజ్ ఏకలవ్య విద్యాలయం పై దృష్టి సారించి అమలు చేసే విధంగా ప్రకటనలు ఉండాలని ఆయన కోరారు. ప్రభుత్వం గిరిజనుల సంక్షేమంపై చిత్తశుద్ధి లేకుండా వ్యవహారిస్తుందని భరత్ ప్రసాద్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పబ్లిక్ సిటీ నిమిత్తం ఆర్భాటాలు తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ విలేకరుల సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ముక్తాల రేనయ్య నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి సైదులు యాదవ్, శీను నాయక్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకి ,హత్యా నాయక్ నాయకులు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# క్రికెట్ లీగ్ టోర్నీలో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు విజయం

**నాగర్ కర్నూల్, మే 20 ప్రజా జ్యోతి :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో జరిగిన అండర్ 23 విభాగం లీగ్ మ్యాచ్ లో నాగర్ కర్నూల్ జిల్లా జట్టు విజయం సాధించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీ ఎ) అండర్ 23 విభాగం లీగ్ టోర్నీ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ ఏ బి సి క్రికెట్ మైదానంలో రెండు రోజులపాటు జరిగింది.వనపర్తి జిల్లా జట్టు నాగర్ కర్నూల్ జిల్లా జట్ల మధ్య జరిగిన లీగ్ మ్యాచ్ లో నాగర్ కర్నూల్ అండర్ 23 జట్టు విజయం సాధించింది.మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వనపర్తి జట్టు నిర్ణీత 39.1 ఓర్లలో 138 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది.వనపర్తి జట్టు లో మహేష్ నాయక్ 44 పరుగులు చేశాడు.నాగర్ కర్నూల్ కు చెందిన బౌలర్ గగన్ నాలుగు వికెట్లు తీసుకోగా,నిరంజన్ 3 వికెట్లు తీసాడు.మొదటి ఇన్నింగ్ లో బ్యాటింగ్ చేసిన నాగర్ కర్నూల్ జట్టు 127 పరుగులకు ఆలౌట్ కాగా,క్యాతేశ్వర్ 33,రామ్ చరణ్ 28 పరుగులు చేశారు.రెండవ ఇన్నింగ్స్ లో వనపర్తి జట్టు 64 పరుగులకు ఆలౌట్ కాగా నాగర్ కర్నూల్ కు చెందిన బౌలర్ నిరంజన్ నాలుగు, చైతన్య కుమార్ రెండు వికెట్లు తీసుకున్నారు. 2వ,రోజు 75 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన నాగర్ కర్నూల్ జట్టు ఆరు వికెట్లు కోల్పోయి టార్గెట్ ను ఛేదించి విజయం సాధించింది.రెండు ఇన్నింగ్ లలో అద్భుత ప్రదర్శనతో 7 వికెట్లు సాధించిన నాగర్ కర్నూల్ జట్టు క్రీడాకారుడు నిరంజన్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. ఈమ్యాచ్ లలో నాగర్ కర్నూల్ జట్టు ఇంచార్జ సతీష్,కోచ్ అభిజిత్,వనపర్తి జట్టు ఇంచార్జ్ జయశంకర్, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు మొహమ్మద్ మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

# కన్న కూతురిని కడతేర్చిన కసాయి తల్లి

**-గతంలో భర్తను కూడ చంపిన మహిళ**



**నాగర్ కర్నూల్, మే 20 ప్రజా జ్యోతి :** కన్న కూతురిని స్వంత తల్లి గొంతు నులిమి చంపి,నీటి గుంత లో పడేసిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల చెన్నంపల్లిలో చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్కర్నూల్ జిల్లా లింగాల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన ఎల్లమ్మ అనే మహిళ గతంలో తన భర్తను హత్య చేయగా ఇప్పుడు తన సొంత కూతురు నందిని (7) ని కూడా గొంతు నులిమి చంపి,నీటి గుంటలో పడడేసింది.దాదాపు గంట తర్వాత బంధువులు బయటికి తీయగా అప్పటికే మృతి చెందడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడం తో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.గత ఐదు నెలల క్రితం భర్త రాములు ను రోకలి బండ తో చంపి జైలుకు వెల్లి వచ్చిందని అ సంఘటన మరవక ముందే కూతురును కూడా చంపేయడం తో గ్రామం లో విషాదం నెలకొంది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి**

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలకు చోటు వద్దు**

**-చెంచుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**తాండూర్ మే 20 ప్రజా జ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల కోసం అందరూ సిద్ధం కావలసిన అవసరం ఎంతైనా ఉందని పరిగి శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం రోజు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి, జిల్లా పార్టీ పరిశీలకుడు వినోద్ కుమార్, నరేందర్ రాంశెట్టి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశ ప్రారంభానికి ముందుగా రెండు దేశాల మధ్య జరిగిన ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఫౌరులు, ప్రజల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు సభ ప్రాంగణమంతా మౌనం పాటించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అంటే ఒక్క కుటుంబం లాంటిదని గుర్తు చేశారు.కొత్త, పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ జండా కింద పని చేసే ప్రతి కార్యకర్త సమానమే అని సూచించారు.పార్టీని విమర్శిస్తూ, దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల విష ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.దేశానికే స్వాతంత్ర్యం అందించిన కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నందుకు ప్రతి కార్యకర్త కూడా గర్వపడాలన్నారు.సంస్థ గతంగ పార్టీ ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కొత్తగా పార్టీ పదవులు ఆశించేవారు,స్వయంగా దరఖాస్తు సిద్ధం చేసుకొని ఇంచార్జీలకు ఇవ్వాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు రోడ్లు మెరుగుపడతాయని చెప్పారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.ప్రభుత్వం చేసిన మంచి పనిని కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. గత పాలకులు తాండూరులో గతంలో శిలాపలకాలు వేశారు తప్ప, అభివృద్ధి ఎక్కడ చేయలేదని విమర్శించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎంతమంది చెంచు కుటుంబాలు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ కల్వ సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైల్వార్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి

### ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి



**బషీరాబాద్ మే 20 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రోజు సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ రైతులకుఎటువంటి ఇబ్బంది లేకుండా వడ్లను కొనుగోలు చేయాలని తూకంలో ఎటువంటి మోసాలు జరగవద్దని సొసైటీ అధికారులకు సూచించడం జరిగింది. సమయానికి వడ్ల బస్తాలు అందించాలి ఎప్పటికప్పుడు లారీల ద్వారా లోడింగ్ చేసి మిల్లులకు పంపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట మండల కేంద్రంలో ని బి కే ఆర్ ఫంక్షన్ హాల్



**మోమిన్ పేట్ మే 20 (ప్రజా జ్యోతి ):** మరుపల్లి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పి శ్రీకాంత్ గౌడ్ సంగీత దంపతుల కుమారులైన విశ్వజిత్ గౌడ్, వర్షిత్ గౌడ్ చిన్నారుల పుట్టు పంచల కార్యక్రమములో ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆనంద్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వికారాబాద్.దారుర్. మరుపల్లి. కోటిపల్లి. మోమిన్ పేట్ మండల ప్రజా ప్రతినిధులు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాజీ బైండ్ల విజయ్ కుమార్.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎన్ నర్సింహారెడ్డి. మోమిన్ పెట్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డబ్బాని వెంకట్. మోమిన్ పెట్ సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి. మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు డాకూరి శ్రీనివాస్ రెడ్డి. మార్పల్లి మాజీ జెడ్పిటిసి మధుకర్. కోటపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్. సర్పంచుల సంఘం అధ్యక్షుడు మాజీ వెంకటేశం. నాయకులు మల్లేశం. మైపాల్ రెడ్డి. శ్రీ రాములు. మల్ల య్యా. బుచ్చన్న. ఎల్లారెడ్డి. వీరేశం. మోహన్ రెడ్డి. మురళీమోహన్. పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు రాష్ట్రంపై ఉండాలి

**నంగునూరు (ప్రజా జ్యోతి ):** నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామంలో జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం, కళ్యాణ మహోత్సవం పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి మహిళలు మంగళ హారతులతో, డప్పు సప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని .తల్లి చల్లని దీవెనలతో మీకు మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని అమ్మవారిని కోరినట్టు తెలిపారు.ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన, కుల పెద్దలకి అభినందనలు తెలియజేశారు దేవతల ఆశీస్సులు పొందారు.

## జిల్లా ఋతు ప్రేమ హెల్త్ సొసైటీ సాకారంతో.. మహిళల ఆరోగ్య సంక్షేమంపై అవగాహన సదస్సు





**హుస్నాబాద్, మే 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో మంగళవారం హుస్నాబాద్ పట్టణ మహిళల ఆరోగ్య సంక్షేమంలో భాగంగా రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా ఋతు ప్రేమ హెల్త్ సొసైటీ సాకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ మహిళా సంఘాల మహిళలకు నెలసరి క్రమంలో భాగంగా ఉపయోగించే ప్యాడ్స్ వలన కలిగే అనార్థాల గురించి తెలియజేస్తూ మెంస్ట్రువెల్ కప్స్ వాడకం, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన సదస్సు నందు వివరంగా తెలియచేయడం జరిగింది. ప్రతి ఒక్క మహిళ తప్పనిసరిగా ఉపయోగించి ఇంకొకరికి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మహిళా సంఘాల సభ్యులకు ఉచిత మెంస్ట్రువెల్ కప్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్, సిడిపిఓ సౌమ్య, మెడికల్ ఆఫీసర్ మైమున, మెప్మా ఎడిఎంసి సంతోషి, పంచాయతీ కార్యదర్శి మాధవి, తాజా మాజీ మహిళా ప్రజా ప్రతినిధులు చైర్మన్ ఆకుల రజిత, నళినీ దేవి, ఆర్పి లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి) :** మెదక్ మండల పరిధిలోని మక్తభూపతిపూర్ గ్రామంలో మంగళవారం రోజు నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం మాజీ సర్పంచ్ గట్టయ్య గ్రామ పెద్దలు మాజీ ఎమ్మెల్యే కి మెమొంటోను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు సత్య గౌడ్,మాజీ సర్పంచ్ గట్టయ్య, నాయకులు కిష్టయ్య, గొల్ల. రాములు, అశోక్, ఇక్బాల్, వెంకటేశం, పెద్ద గంగయ్య, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎంబిపూర్ మహేష్, మరియు మోహన్, లింగ రెడ్డి, కిష్టా గౌడ్ ఆర్కే శ్రీనివాస్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఢిల్లీ చర్చల్లో కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి), 20 మే :** రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై ఢిల్లీలో ఏర్పాటు చేసిన దేశంలోని జిల్లా కలెక్టర్లకు, ఇంజనీరింగ్ అధికారులకు జరిగిన చర్చ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పైన ఎంపిక చేయబడిన దేశంలోని వందమంది జిల్లా కలెక్టర్లకు, ఇంజనీరింగ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకున్న చర్యలను వివరిస్తూ నేషనల్ హైవే పై ఇంకా తీసుకోవలసిన భద్రతాచార్యులపై సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా కలెక్టర్, ఎస్పి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఇంజనీరింగ్ అధికారులు పాటించే విధంగా రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తే పెద్ద ఎత్తున ప్రమాదాలు నివారించవచ్చు అని సూచించారు.

## కౌడిపల్లి లో సంవిధాన్ భారీ ర్యాలీ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 20 :** ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో సంవిధాన్ బచావో కార్యక్రమాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కౌడిపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా , సంస్థ గత ఎన్నికల పరిశీలకులు వరప్రసాద్ ,నర్సాపూర్ తాలూకా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. అతిథులను గ్రామ శివారు శ్రీ అభయ రామాలయం నుండి మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుముల శేష సాయి రెడ్డి , మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ .మండల ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు కార్యకర్తలు నాయకులు జై భీమ్ జై జై భీమ్, సంవిధాన్ బచావో అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రస్తుతం రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనడమే మన బాధ్యత. ప్రతి పౌరుడూ రాజ్యాంగ విలువలను గౌరవించి, ప్రజాస్వామ్యాన్ని రక్షించే దిశగా అడుగులు వేయాలి" అని అన్నారు. అనంతరం మండల అధ్యక్ష ,గ్రామ అధ్యక్షుల నామినేషన్ పట్టాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చిన్నం రెడ్డి, ,మండల ఉపాధ్యక్షులు రఘు , ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ సింగ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామాంజనేయులు,శ్రీనివాస్ గౌడ్, డొంతుల దుర్గయ్య, నాయకులు పాషా, చంద్రం దుర్గ గౌడ్ , మటూరి శాకయ్య, పాం శేఖర్ ,ప్రభాకర్ చారి, కోర్ర శ్రీను నాయక్,శంకర్ నాయక్, వెంకటేశం,పోచయ్య, మల్లేష్,పోచ గౌడ్,రమేష్ ,నరహరి,కాయిత లక్ష్మణ్, గుప్తా ,లక్ష్మణ్ ,మల్లేశం,పుండరీకం,పాండు ,వెంకటేశం,గోయినిపల్లి రాజు, మక్బూల్ ,పర్వతాలు ,సాయిలు , సత్యగౌడ్,రవి,ప్రకాష్, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

